# నేటి డిజిటల్ యుగంలో సామాజిక న్యాయము అందించుట కొరకు సమర్ధవంతమైన సమాచార వ్యవస్థను రూపొందించటానికి కావలసిన ప్రాధమిక సూత్రాలు.

ఈ సూత్రాలను సెప్టెంబరు నెల 2021లో జరిగిన " నేటి డిజిటల్ యుగంలో సామాజిక న్యాయము అందించుట కొరకు సమర్ధవంతమైన సమాచార వ్యవస్థ" అనే అంశము పై జరిగిన అంతర్జాతీయ చర్చలో భాగంగా రూపొందిచబడిన ప్రకటనపత్రము నుండి సేకరించడమైనవి.

మహిళలపై హింస, పిల్లలపై వేధింపులు,పేదరికము,సమస్యల పరిష్కారము, స్వీయ నిర్ణయాలు,జాత్యాహంకారము, వలసలు ,కార్మిక హక్కులు మరియు స్థానిక హక్కులు, ఆరోగ్యము , భూమి మరియు వాతావరణం, సమస్య ఏదేమైనప్పటికీ ... సమర్ధవంతమైన సమాచార వ్యవస్థ లేకుండా ఏ సమస్యను కూడా అధిగమించలేము.

మరి ఈ సమస్యను అధిగమించడానికి మనము సమగ్ర మరియు సంపూర్ణమైన డిజిటల్ పరిజ్ఞానాన్ని రూపొందించవలసిన అవసరత ఎంతైనా ఉంది . ఈ పరిజ్ఞానం ద్వారా ప్రజలు గౌరవప్రదమైన జీవితం మరియు సరియైన న్యాయమును పొందుటకు వీలు కల్పిస్తూ ఏటువంటి పరిస్థితులలో కూడా మానవ విలువలను త్రొక్కి వేయకుండా చూడాల్సిన బాధ్యత కూడా మనపైనే ఉన్నది.

ప్రతి ఒక్కరూ కూడా పారదర్శకమైన సమాచారముతో పాటు , ప్రజాస్వామ్య పద్ధతులలో జరుపబడే చర్చలలో పాల్గొనుటకు అవకాశం కల్పించాలి. ఇందుకుగాను కొన్ని ప్రత్యేకమైన సూత్రాలను , నియమాలను రూపొందించాలి .ఈ పద్ధతులు ప్రతి ఒక్కరిని ఆంక్షలు లేని సమాచార వ్యవస్థకు మరియు జ్ఞాన సంపాదనకు ప్రవేశం కల్పిస్తాయి. వీటి ద్వారా ప్రతి ఒక్కరూ శాంతియుత జీవనాన్ని, సాధికారతను,బాధ్యత గల పౌర ఒడంబడికను మరియు పరస్పర జవాబుదారీతనాన్ని పెంపొందించుకుంటారు. చారిత్రాత్మకమైన సమాచార వ్యవస్థ మరియు హక్కులలో భాగమైన ఈ సూత్రాలు ప్రపంచములోని ప్రతి ఒక్కరికీ సమాచార వ్యవస్థపై సమానమైన హక్కును కల్పిస్తాయి.

- ప్రతి ఒక్కరు సమాచారాన్ని ఇచ్చి పుచ్చుకొనుటకు, జ్ఞానాన్ని పంచుకొనుటకు అధికారాన్ని కలిగి ఉండాలి. ఇందుకు మనకు సమాచార వ్యవస్థ యొక్క మౌళిక సదుపాయాలలో నిష్పక్షపాతమైన ప్రవేశం మరియు భావ వ్యక్తీకరణ స్వేచ్ఛ అవసరమై ఉన్నది.
- ప్రతి ఒక్కరు సమాచార వ్యవస్థ యొక్క సంఘాలలో అధికారిక ప్రవేశం కలిగి ఉండాలి . ప్రాముఖ్యంగా ఈ సంఘాలు అల్ప సంఖ్యాకులు మరియు బడుగు బలహీన వర్గాల ప్రజల కొరకు ప్రత్యేకమైన ఆలోచన విధానాలు కలిగి ఉండాలి . దీని కొరకు అందరిని కలుపుకొని పోయి, ప్రతి ఒక్కరిని పాల్గొనేలా చేసే సమాచార మౌళిక సదుపాయాలు మరియు డిజిటల్ వేదికలు అవసరం.
- ప్రతి ఒక్కరు న్యాయమైన మరియు నిష్పక్షపాతమైన సమాచారాన్ని పొందుటకు అర్హులై ఉండాలి. దీని కొరకు నైతిక ప్రమాణాలు, జవాబుదారీతనం, తప్పుడు సమాచార విషయమై దిద్దుబాటు చర్యలు మరియు ఆ నష్టానికి పరిహారం చెల్లించే విధానాలు కలిగిన వ్యవస్థలను సిద్ధపరచాలి.
- ప్రతి ఒక్కరు గౌరవానికి మరియు మర్యాదకు అర్హులని గ్రహించాలి. దీని కొరకు పారదర్శకమైన మరియు జవాబుదారీతనంతో కూడిన ప్రసార మాధ్యమాలు మరియు డిజిటల్ సేవలు అవసరం.

- ప్రతి ఒక్కరు తమ సమాచారం పై నియంత్రణ మరియు గోప్యతపై అధికారాన్ని కలిగి ఉండాలి.ఇందులో భాగంగా తమ సమాచారాన్ని తొలగించుకొనేందుకు వారు హక్కు కలిగి ఉండాలి (మానవ హక్కుల ఉల్లంఘన మరియు నేర చర్యలలో తప్ప). ఈ ప్రక్రియ సహజసిద్ధంగా మరియు అంతర్గతంగా చట్టపరమైన ముసాయిదాను కలిగి ఉన్నదని డిజిటల్ గుర్తింపు పొందిన ప్రతి వ్యక్తికి తెలియపరచాలి. దీని ద్వారా వ్యక్తి యొక్క గోప్యత మరియు మానవ హక్కులకు ఎటువంటి భంగం వాటిల్లకుండా ఉంటుంది.
- ప్రతి ఒక్కరు తమ వ్యక్తిగత సాంస్కృతిక మరియు భాషాపరమైన గుర్తింపు పై హక్కుకలిగి ఉండాలి. ఇందుకు గాను భిన్న సంస్కృతులను, భాషలను ఏకం చేసే ప్రసార మాధ్యమాల వేదికలు అవసరమై ఉన్నాయి. మరియు వాటి యొక్క యాజమాన్యం మరియు నియంత్రణపై కూడా ఈ వేదికలకు అధికారం కలిగి ఉండాలి.
- ప్రతి ఒక్కరు సమాచారాన్ని వ్యక్తపరిచే నైపుణ్యతను మరియు సమాచార మాధ్యమాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలి.ఇందుకు గాను ప్రతి ఒక్కరికి సాంస్కృతిక పరమైన శిక్షణతో పాటు, సంభాషణను మెరుగుపరచుకోవడం, భావవ్యక్తీకరణ, గ్రహించేశక్తి, సూక్ష్మ పరిశీలన మరియు ఆలోచన చేయగల నైపుణ్యతపై అవగాహన కల్గించాలి.
- ప్రతి ఒక్కరు తమ డిజిటల్ మరియు ఎలక్ట్రానిక్ మీడియాను ప్రారంభించడానికి కావలసిన సుస్థిరమైన విద్యుత్తు వనరులను ఉపయోగించుకొనుటకు హక్కుదారులై ఉండాలి.ఇందుకు గాను సౌర (లేక) పవన శక్తి ద్వారా విద్యుత్తు ఉత్పత్తి చేసే సాంకేతిక వ్యవస్థలపై పట్టు సాధించాలి.
- ప్రతి ఒక్కరు కూడా సరసమైన ధరలకు పరికరాలు కలిగియుండుటకు అర్హులై ఉండాలి (లేదా) సురక్షితమైన ప్రదేశాలలో అందరికీ అందుబాటులో ఈ పరికరాలు ఉండాలి. దీనికిగాను సమృద్ధియైన ఆర్థిక వనరులు మరియు పరికరాలను మరమ్మత్తు చేసుకొనే హక్కు కూడా ప్రతి ఒక్కరు కలిగి ఉండాలి.

<u>అనువాదం:</u>

తియో .E. స్టీఫెన్స్ మట్టా

Theo .E. Steaphens Matta

చిత్తూరు, ఆంధ్రప్రదేశ్

భారతదేశం (India)

### About the Telugu language

Telugu is one of India's major languages, ad one of six languages designated as a classical language by the Government of India. It is an official language of the states of Andhra Pradesh and Telangana. Currently, it has more than 90 million speakers worldwide, and according to the Center for Immigration Studies, Telugu has become one of America's fastest growing foreign languages.

### About the translator

Theo E. Steaphens Matta, an engineer turned educationalist from Chittoor district, Andhra Pradesh, South India, holds a Bachelor's in Instrumentation Engineering from JNT University, Anantapur. He runs a school in a remote rural area for historically excluded children, and their parents, can find space to explore life skills in building grassroots leadership for global change.

He is deeply involved in community-based advocacy for the rights of the oppressed and is also an environmental activist. He offers training and capacity building support for persons with disabilities, young women and men who aspire to become teachers. He conducts sessions on digital literacy for first generation learners. With the help of committed medical professionals, his team conducts medical camps in rural areas where there is no access to quality medical care.

He loves to write, sing, translate and volunteer with several NGOs and FBOS committed to social justice and peace. He is pursuing his MA in Sociology at SV University, Tirupati. He can be reached at theo1050@gmail.com